ప్రజాశక్తి
గురువారం 13 జూలై 2023

గురునాయుడుకు 2 వెండి పతకాలు

ప్రజాశక్తి-నెల్లిమర్ల

మండలంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన వెయిట్ లిఫ్టర్ శనపతి గురునాయుడు.. కామన్వెల్త్ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో సత్తాచాటాడు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. 55 కిలోల విభాగంలో పాల్గొని రెండు వెండి పతకాలను కైవశం చేసుకున్నాడు. గురునాయుడును పలువురు అభినందించారు.

పతకాలతో గురునాయుడు

చెరకు రైతుకు సహకారమేదీ?

- ప్రభుత్వ విధానాల వల్లే జిల్లాలో చెరకు సాగు తగ్గుముఖం
- సుగర్ పాలసీ రూపొందించని రాష్ట్ర ప్రభుత్వం
- మద్దతుధర కల్పించని కేంద్రం
- భీమసింగి సుగర్స్ తెరిపించమంటే పిల్లిమొగ్గలు

నాట్యం చేయడం చేతకాని ఓ నృత్యకారుడు.... మద్దెల వాడు సరిగా వాయించలేదన్నాడట. చెరకు రైతుల విషయంలో ప్రభుత్వ నాటకం అచ్చంగా అలాగే ఉంది. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని తెరిపించమంటే రైతులు తగినంతగా సాగుచేయకపోవడం వల్లే ఫ్యాక్టరీ తెరిపించడం సాధ్యం కాలేదని చెప్తోంది. ఇటీవల జిల్లాకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలతో జిల్లాలో మరోసారి భీమసింగి చెరకు రైతుల సమస్య చర్చనీయాంశమైంది.

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయగనగరం ఉమ్మడి జిల్లాలో పెద్దగా సాగునీటి వనరులు లేకపోవడంతో నీటి వసతి కాస్త అటు ఇటు అయినా చెరకు, గోగు విస్తారంగా పండేది. గోగు నారకు మద్ధతు ధర లేకపోవడంతో దాదాపు గోగు సాగు తగ్గిపోయింది. ఫలితంగా గోగు నార కొనుగోలు కేంద్రాలు (సిసిఎఫ్), జ్యూట్ మిల్లులు దాదాపు కనుమరుగయ్యాయి. ఈ సంగతి కాస్త పక్కనబెడితే ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో చెరకు సాగు సాగువిస్తీర్ణం 50వేల ఎకరాలకుపైగా ఉండేది. సాగులో రాష్ట్ర ప్రభుత్వ సహకారం లేకపోవడం, కేంద్ర ప్రభుత్వం మద్ధతు ధర కల్పించకపోవడం, గడిచిన పదేళ్ల కొత్తగా పరిశోధనలు చేపట్టకపోవడం వల్ల రికవరీ తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు క్రమంగా చెరకు సాగును తగ్గించుకుంటున్నారు. 2014-15లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో చెరకు సాధారణ విస్తీర్ణం 37,297 ఎకరాలుకాగా, ప్రస్తుతం 11,265 ఎకరాలకు తగ్గింది. దీన్నిబట్టి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 26,,032 ఎకరాలు తగ్గిపోయినట్టు స్పష్టమౌతోంది. రాష్ట్రంలో చెరకు పరిశోధనలు గడిచిన రెండు దశాబ్దాలకాలంగా జరగడం లేదు. ఫలితంగా సుమారు పదేళ్లగా కొత్తరకం విత్తనాలు అందుబాటులో లేకపోవడం వల్ల దిగుబడి కూడా సగానికి సగం తగ్గిపోతోంది. సుగర్ రికవరీ రేటు కూడా మన రాష్ట్రంలో 9.5శాతానికి మించిరావడం లేదు. మరోవైపు చెరకు రైతులకు సబ్సిడీ పథకాలు లేవు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉత్పత్తికి అయ్యే ఖర్చుపై మద్ధతు ధర ప్రకటించకపోవడం వల్ల రైతులకు గిట్టుబాటు కాని పరిస్థితి. ధరలో లోటును భర్తీచేసే చెరకు పాలసీని కూడా పదేళ్ల క్రితమే అప్పటి రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసింది. దీంతో, జిల్లాలో క్రమంగా సాగు విస్తీర్ణం తగ్గింది. భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 60వేల ఎకరాల నుంచి 11వేల ఎకరాలకు తగ్గింది. అనివార్యంగా ఉత్పత్తి కూడా అదే స్థాయిలో తగ్గింది. ఇందుకు బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం సాగు, దిగుబడి తగ్గడాన్ని బూచిగా చూపి ఏకంగా పరిశ్రమలనే మూసి వేసేందుకు, ఆ తరువాత రియల్ ఎస్టేట్‌గా మార్చేందుకు కంకణం కట్టుకుంది. రైతులు పండించడం లేదంటూ బుకాయిస్తోంది. ధర లేకపోవడమే ఇందుకు కారణమని చెబుతోంది.

ఈ నేపథ్యంలో ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? కేంద్రాన్ని ఎందుకు నిలదీయడం లేదు? రాష్ట్రంలోనైనా పెంచే ఆలోచన ఎందుకు చేయడం లేదు? తమకు ఇస్తున్న ప్రోత్సాహకాలేమిటి? అని చెరకు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం సుగర్ ఫ్యాక్టరీలను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించడం లేదా రియల్ ఎస్టేట్‌గా మార్చడం వంటి చర్యలకు పాల్పడుతోందని ఎపి రైతు సంఘం, చెరకు రైతు సంఘం నాయకులు విమర్శిస్తున్నారు. అందుకు తగ్గట్టే సీతానగరం పరిధిలోని ఎన్‌సిఎస్ సుగర్ ఫ్యాక్టరీ ఆస్తులను వేలం వేశారు. వీటిని అధికార పార్టీకి చెందిన నాయకులే వసపర్చుకున్నారని కూడా విమర్శలు ఉన్నాయి. దీనికి సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం సుమారు 40 నుంచి 60కిలో మీటర్ల దూరంలోవున్న రేగిడి మండలం సంకలి సుగర్ ఫ్యాక్టరీలో క్రషింగ్ ఏర్పాట్లు చేశామని ఉచిత సలహాలు ఇస్తోంది.

ఉమ్మడి విజయనగరం జిల్లాలో 2014 నుంచి చెరకు సాగు విస్తీర్ణం

సంవత్సరం	విస్తీర్ణం (ఎకరాల్లో)
2014-15	37,297
2015-16	34,230
2016-17	33,180
2017-18	31,191
2018-19	29,237
2019-20	22,407
2020-21	14,882
2021-22	12,190
2022-23	11,265

ధర పెంచితేనే సాగు, ఉత్పత్తులు పెరుగుతాయి

ధరను పెంచితేనే సాగు, ఉత్పత్తి పెరుగుతుంది. ప్రభుత్వానికి ఆ మాత్రం తెలీదా? ఉద్దేశపూర్వకంగానే రైతుల్ని తికమక పెడుతోంది. చిత్తశుద్ధి ఉంటే మద్ధతు ధర కల్పించడం ద్వారా సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషిచేయాలి. స్వామినాధన్ కమిషన్ ప్రకారం చెరకు ఉత్పత్తి ధరపై అదనంగా 50శాతం కలిపి ధర నిర్ణయించే విధంగా కేంద్రంపై ఒత్తిడి చేయాలి. నూతన పరిశోధనలు జరిపి, కొత్తకొత్త ఆవిష్కరణలతో చెరకు సాగును ప్రోత్సహించాలి. అంతే, తప్ప తమకు సంబంధం లేదన్నట్టు రైతులపైకి నెట్టేసి భీమసింగి సుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం సరికాదు.

- గుల్లిపల్లి లలిత, భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్

ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

సమస్యల పరిష్కారానికి
ఎండిఎం కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

20ఏళ్ల నుంచి పనిచేస్తున్న తమను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన కార్మికులు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ప్రతి నెలా 5వ తేది లోపు వేతనాలు చెల్లించాలని, 12 నెలలకు వేతనాలు ఇవ్వాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ. 20కు పెంచాలని, పథకానికి బడ్జెట్ పెంచాలని, ప్రమాదబీమా సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. పథకాన్ని ప్రైవేటుసంస్థలకు అప్పగించరాదని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి, సిఐటియు నాయకులు ఎ.జగన్మోహన్ మాట్లాడుతూ పాఠశాలల్లో రాగిజావ తయారు చేసేందుకు గ్యాస్, వంటపాత్రలను ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. మెనూలో లేనివి పెట్టేందుకు వర్కర్లపై ఆర్థిక భారంపడుతోందని అన్నారు. పాడై పోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఆ కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని కోరారు. జగనన్న గోరుముద్ద పేరుతో ఇస్తున్న మెనూ ఛార్జీలకు సంబంధం లేకుండా రోజుకో ఐటెంతో ప్రభుత్వం మెనూ తయారు చేసి వర్కర్లపై భారాన్ని మోపిందన్నారు. నూతన విద్యావిధానం అమలు వలన వర్కర్లు ఉపాధికోల్పోతున్నారని తెలిపారు. పొమ్మన లేకుండా పొగపెడుతున్న చందంగా ప్రభుత్వ పథకాన్ని అక్షయపాత్ర వంటి సంస్థలకు అప్పగించడం సరికాదన్నారు. స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ప్రాంతాలలో వాటిని రద్దుచేసి వర్కర్లతోనే పథకం కొనసాగించాలని, కార్మికులకు 12 నెలలకు వేతనాలు చెల్లించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఇఒ లింగేశ్వరరెడ్డికి వినతి అందజేశారు.

పాకలు వేసి... పాగా వేస్తున్నారు

ఐటిఐ కాలనీ వద్ద ప్రభుత్వ స్థలం ఆక్రమణ

ప్రజాశక్తి- బొబ్బిలి

పట్టణంలోని ఐటిఐ కాలనీ వద్ద ప్రభుత్వ భూమిలో కొంతమంది పాకలు వేసి పాగా వేస్తున్నారు. ఐటిఐ కాలనీ, జగనన్న లేఆవుట్‌కు అనుసరించి ఉన్న ప్రభుత్వ స్థలంలో కొంతమంది పాకలు వేసి స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. స్థలం ఆక్రమిస్తున్న వారికి సొంత ఇల్లు ఉన్నప్పటికీ పశువులకు శాల నిర్మిస్తున్నామని చెప్పి పాకలు వేసి ప్రభుత్వ స్థలాన్ని కొట్టేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ స్థలంలో వేసిన పాకలు

మలాల ఆశయాలతో ముందుకు సాగాలి

ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు వి.లక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మలాల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు వి.లక్ష్మి కోరారు. బుధవారం స్థానిక ఆదిత్య కాలేజీలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. నేడు మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చదువుకునే అవకాశాలు అంచలంచెలుగా తగ్గిపోతున్నాయని చెప్పారు. ఇప్పుడు మహిళలు చదువుకుంటున్నారంటే సావిత్రిభాయి పూలే, మలాల వంటి మహిళలు చేసిన పోరాటాలే కారణమన్నారు. ప్రస్తుతం ఆ పోరాటాలను తుంగలోకి తొక్కే విధంగా విద్యా విధానంలో మార్పులు తెస్తున్నారని చెప్పారు. ఈ మార్పు వల్ల చాలామంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. నూతన విద్యావిధానాన్ని వ్యతిరేకించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. మలాల స్ఫూర్తితో ప్రతి ఒక్కరికీ విద్య అందే విధంగా ఎస్ఎఫ్ఐతో కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి జె.రవికుమార్, టౌన్ గర్ల్స్ కన్వీనర్ ఎస్.లావణ్య, పట్టణ కార్యదర్శి పి.రమేష్, పట్టణ కమిటీ నాయకులు యర్రమ్మ, మధు, సాయి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకులు వి.లక్ష్మి

నేడు మంత్రి బొత్స సత్యనారాయణ రాక

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి ఆరోజు ఉదయం నగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. 14న ఉదయం 9.30 గంటలకు శ్రీకాకుళం బయలుదేరి వెళ్లనున్నారు. 15న ఉదయం 10.30 గంటలకు విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో నెల్లిమర్ల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నెల్లిమర్ల ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులతో సమీక్షిస్తారు.

ఉద్యమంలా మొక్కలు నాటాలి

కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి - జామి

రోడ్లకు ఇరువైపులా, వీధుల్లో, ఖాళీ స్థలాల్లో ఉద్యమంలా మొక్కలు నాటాలని కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో నిర్మాణంలో ఉన్న విశాఖ - రాయపూర్ జాతీయ రహదారిలో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలన్నారు. అందుకు గాను ఒక్కొక్కరు ఒక్కో మొక్కను నాటి మూడేళ్ల పాటు సంరక్షించాలని సూచించారు. జాతీయ రహదారుల్లో పచ్చదనం కోసం.. ఆహ్లాదకర వాతావరణం కోసం కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకొని ఇళ్ల వద్ద, బడుల వద్ద, కార్యాలయాల వద్ద మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు డైరెక్టర్ రోహిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపు మేరకు అన్ని జాతీయ రహదారుల పరిధిలో ప్రత్యేకంగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. కొర్లాం - కంటకాపల్లి సెక్షన్ పరిధిలో 24 కిలోమీటర్ల మేర సుమారు మూడు లక్షల మొక్కలు నాటుతున్నామని వివరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ సూర్యకళ, ఎన్‌హెచ్ఎఐ ప్రాజెక్టు డిప్యూటీ మేనేజర్ కిరణ్‌కుమార్, తహశీల్దార్ హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

రీ-సర్వేలో సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేయాలి

జామి, శృంగవరపుకోట : భూముల రీ - సర్వేలో అన్ని రకాల సాంకేతిక ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జామి, ఎస్.కోట అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. విజయనగరం ఆర్డీవో ఎం.సూర్యకళతో కలిసి బుధవారం జామి, ఎస్.కోట మండలాల్లో పర్యటించారు. గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరీజేషన్ ప్రక్రియను పరిశీలించారు. కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని లాగిన్లలో పెండింగ్ ఉన్న పనులను దశల వారీగా పూర్తి చేయాలని.. అప్పుడే అనుకున్న లక్ష్యాలను నిర్ణీత గడువులో చేరుకోగలమని పేర్కొన్నారు. జామి, ఎస్.కోట మండలాల్లో ఇప్పటి వరకు జరిగిన పని వివరాలను ఆయా తహశీల్దార్లను, మండల సర్వేయర్లను అడిగి తెలుసుకున్నారు. నివేదికలను పరిశీలించారు.

సమస్యలపై గ్రీన్‌అంబాసిడర్ల ధర్నా

ప్రజాశక్తి - లక్కవరపుకోట

దీర్ఘకాలంగా వెంటాడుతున్న గ్రీన్ అంబాసిడర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావుకు వినతి అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ల వేతనాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని వాపోయారు. తక్షణమే వారి బకాయి వేతనాలు చెల్లించి, జిఒ 680 ప్రకారం రూ.10 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులిస్తూ పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రమాదవశాత్తు విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు మొదటి వారం నుండి జిల్లా వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు గాడి అప్పారావు, చల్లా జగన్, తరిణి వెంకటరమణ, గ్రీన్ అంబాసిడర్లు సిహెచ్ అప్పారావు, గొల్ల కామేశ్వర్, సోములు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విజయనగరం టౌన్ : సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం విశ్వవిద్యాలయం ఆప్తోమెట్రీ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఈ పరీక్షలు జరిపారు. విజయనగరం, విశాఖపట్నంకు చెందిన 460 మంది విద్యార్థులకు పరీక్షలు జరపగా 74 మందికి కంటి దోషాలు ఉన్నట్టు గుర్తించారు. ఎన్ఎస్ఎస్, ఆప్టొమెట్రీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సౌరబ్ బెనర్జీ, ఈశ్వర్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కె.మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి సిబ్బందిని, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వైస్ ఛాన్సలర్ వి.వి.రేవంత్, కరెస్పాండెంట్ డాక్టర్ ప్రజ్ఞా సుమ, ప్రిన్సిపల్ రాబర్ట్ పాల్గొన్నారు.

రోటరీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ ఇస్కాన్ టెంపుల్ నిథైశ్వని మాతాజీ హాజరై నూతన కార్యవర్గానికి ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా మాతాజీ మాట్లాడుతూ తాము ఏ విధమైన సహాయం చేస్తే దానికి పదింతల సహాయం తిరిగి మానవుడు పొందగలుగుతాడని శ్రీకష్ణ పరమాత్మ ప్రబోధించారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కె.కృష్ణశాంతి రోటరీ క్లబ్ అధ్యక్షురాలిగా, నీతా విజ్వానీ కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. మొదటి సేవా కార్యక్రమంగా పేద మహిళకు కుట్టు మిషన్ ఉచితంగా అందజేశారు. లక్ష 11 వేల రూపాయలు నగదు పోలియో నిర్మూలన నిధికి అందజేశారు. కార్యక్రమంలో గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కె.తిరుమల ప్రసాద్, మండా రవి, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 20 వ డివిజన్లోని గేదెల వీధిలో ఎన్నో ఏళ్ల నాటి ఇళ్ల పట్టాల కల నెరవేరింది.కోలగట్ల వీరభద్ర స్వామి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గేదెల వీధిలో 61 మంది లబ్ధిదారులకు పట్టాలను మంజూరు చేశారు. దీంతో హర్షాతిరేకాల నడుమ స్థానికులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ఘనంగా సత్కరించి గజమాలలతో అభినందించారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ లంచగొండితనం, అవినీతి లేకుండా పథకాలను నేరుగా లబ్ధిదారులకే అందిస్తున్నా మన్నారు. తాను పర్యటిస్తున్న సమయంలో గేదెల వీధిలో స్థానికులు ఇళ్లపట్టాలు కావాలని అభ్యర్థించిన మేరకు అధికారులతో సంప్రదించి త్వరితగతిన పట్టాలు మంజూరయ్యే విధంగా కృషి చేసామన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ముచ్చులయ యాదవ్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ కంటభుక్త తవిటి రాజు, కనకల నాగవల్లి, నాగవంశం డైరెక్టర్ అవనాపు లక్ష్మణరావు, పైడితలమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ నక్క జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

రూ.58 లక్షలతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలో రూ.58 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేసారు. 7, 8, 9 డివిజన్లో రహదారులు, కల్వర్టుల నిర్మాణ పనులను ప్రారంభించారు. 7వ డివిజన్ ఎఫ్‌సిఐ గోడౌన్ వద్ద, 8 వ డివిజన్ కానుకుర్తి వారి వీధిలో రహదారి నిర్మాణానికి, 9వ డివిజన్ రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద రహదారి, గోశాల, మజ్జివీధి ప్రాంతాలలో రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. స్థానికులు వినతి రూపంలో ఇచ్చిన సమస్యలను కూడా వెను వెంటనే పరిష్కరించారు. రాజ్యలక్ష్మి థియేటర్ వద్ద ఉన్న పాఠశాలలో బోరింగ్ లేదని ఉపాధ్యాయులు డిప్యూటీ స్పీకర్ దృష్టికి తెచ్చిన వెంటనే పాఠశాలలో బోరింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. 7వ డివిజన్‌లో వికలాంగురాలు బూర లీలకు త్రిచక్ర వాహనాన్ని అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయా యాదవ్, జోనల్ ఇన్‌ఛార్జిలు అల్లు చాణిక్య, గుజ్జల నారాయణరావు, కోలగట్ల కృష్ణారావు, రెడ్డి గురుమూర్తి, బొద్దాన అప్పారావు, బోడ సింగి ఈశ్వరరావు, కార్పొరేటర్లు పొంతపల్లి మాలతి, సయ్యద్ గౌస్, పొంతపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలు పాఠశాలలోనే ఉండాలి

విజయనగరంటౌన్ : బడి ఈడు పిల్లలంతా ఎక్కడ ఉన్నా తప్పనిసరిగా బడిలో చేరాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో సర్వే ప్రకారం వాలంటీర్లు సర్వే చేసిన బడి బయట ఉన్న పిల్లలందరినీ బడి లో చేర్చాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 3800 మంది డ్రాపౌట్లు ఉన్నట్లు సర్వే ద్వారా గుర్తించామని, వీరందరినీ వారి సమీప స్కూల్ లో చేర్పించి వారికి అన్ని రకాల వసతులను కల్పించాలని సూచించారు. బుధవారం బిపిఎం మున్సిపల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. నగరంలో 15 మంది డ్రాపౌట్లు కస్పా హైస్కూల్, జొన్నవలస, జిజిహెచ్ లలో బుధవారం చేరుతుండగా వారిలో ఆరుగురిని బిపిఎంఎం స్కూల్ లో చేర్పించారు. కలెక్టర్ వారితో మాట్లాడి వారికి పుస్తకాలను, స్కూల్ బాగ్స్‌ను అందించారు. పదో తరగతి విద్యార్థులు తమకు బూట్లు సరిపోలేదని చెప్పగా వాటిని మార్చి కొత్తవి తెప్పించాలని ఎంఇఒకు సూచించారు. ఆనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసారు. స్టాక్ రూమ్ ను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేసారు. రెండో స్లాబ్ అవుతున్న పనులను పరిశీలించి నాడు-నేడు పనుల పై ఆరా తీసారు. నిర్మాణాల అనంతరం పాత పాఠశాల గోడలకు పెయింటింగ్ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో డిఇఒ లింగేశ్వర రెడ్డి, ఎంఇఒలు పివివి రాజు, సత్యవతి, కార్పొరేటర్ తవిటిరాజు, మున్సిపల్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి సమిష్టి కృషి

మేయర్ విజయలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగర అభివృద్ధే ధ్యేయంగా సమిష్టి కృషి చేస్తున్నట్లు మేయర్ విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. మొత్తం 44 అంశాలకు ఆమోదం తెలుపుతూ సమావేశం తీర్మానించింది. 35 పనులు చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో రానున్న రోజుల్లో ప్రజలకు సౌకర్యవంతంగా ఉండాలన్న ఆలోచనతో పనులు చేపడుతున్నామన్నారు. ప్రజలు కూడా సహకరించి నగరాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఫ్లోర్ లీడర్ రాజేష్ మాట్లాడుతూ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేశామని, ఇంకా నగర సుందరీకరణకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆర్.శ్రీరాములనాయుడు, కార్పొరేటర్లు పట్నాన పైడిరాజు, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇఎస్ఐ చందాదారులకు ఆధార్ సీడింగ్ తప్పనిసరి

ప్రజాశక్తి- నెల్లిమర్ల

కార్మిక రాజ్య భీమా చందాదారులు, కుటుంబ సభ్యులు తమ ఖాతాలను ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని కార్మిక రాజ్య బీమా సంస్థ విజయనగరం బ్రాంచ్ మేనేజర్ ఎంఎ బేగ్ కోరారు. బుధవారం ఆయన స్థానిక ఆదిత్యా విద్యాలయంలో ఆధార్ సీడింగ్ చేసే విధానాన్ని, దానివల్ల పొందే లాభాలు ఇఎస్ఐ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాని డాక్టర్ వి సూరిబాబు, హెచ్ఎం అమృతకు ఆన్‌లైన్ చేసే విధానాన్ని తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ఆధార్ సీడింగ్ అంటే హోల్డర్ యొక్క ప్రత్యేకమైన 12 అంకెల ఆధార్ నెంబరును వారు బీమా చేసిన వ్యక్తి నెంబర్‌తో లింక్ చేయడం వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అందించే ప్రత్యేక ప్రయోజన బదిలీలు స్వీకరించడానికి ఆధార్ సీడింగ్ తప్పనిసరిగా అవసరమని తెలిపారు. ఇది దారిద్య రేఖకు దిగువున్న భారతీయ పౌరులకు ఆరోగ్య భీమా కవరేజ్ ను అందిస్తుందన్నారు. ప్రతి ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగస్తులు తప్పనిసరిగా ఆధార్ సీడింగ్ చేయించుకోవాలని కోరారు.

గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్

గంజాయి రవాణాపై కఠిన చర్యలు

ప్రజాశక్తి-వేపాడ

గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. బుధవారం వేపాడ, వల్లంపూడి గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

14న విద్యుత్తు వినియోగదారుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఈ నెల 14వ తేదీన పట్టణంలోని ఉప కార్యనిర్వహక ఇంజనీర్ కార్యాలయం వద్ద నియోజకవర్గస్థాయి విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రికల్ ఎఇ రుద్ర రవికుమార్ సోమవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారుల ఫోరమ్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ విజయనగరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్‌బాబు పాల్గొంటారని శృంగవరపుకోట, లక్కవరపుకోట, జామి, వేపాడ, కొత్తవలస మండలాల వినియోగదారులు వారి విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

రూ. 40 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- భోగాపురం

మండలంలోని రెడ్డి కంచేరు గ్రామంలోని ఇటీవలే మైలపల్లి లక్ష్మి పాన్ షాప్, పొట్నూరు అప్పలనరసయ్య సెలూన్ షాపులు కాలిపోయిన సంగతి తెసిందే. వారికి టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కర్రోతు బంగారు రాజు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున రూ. 40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. బుధవారం పోలిపల్లి తన స్వగృహం వద్ద బాధితులకు ఆర్థిక సాయం అందజేశారు. మండల సీనియర్ నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి ఒక్కొక్కరికి రూ. 5వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బైరెడ్డి రామకృష్ణారెడ్డి, నగిరెడ్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

యుహెచ్‌సి పనుల పరిశీలన

ప్రజాశక్తి-బొబ్బిలి

స్థానిక ఇందిరమ్మకాలనీలో నిర్మాణంలో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఇందిరమ్మ కాలనీలో ఆయన పర్యటించారు. పిచ్చిమొక్కలను, కాలువలో షిల్ట్ తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కాలనీలో ఆక్రమణలు తొలగించాలని పట్టణ ప్రణాళికా అధికారికి సూచించారు.

గిరిశిఖర గ్రామంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

శృంగవరపుకోట పంచాయతీ పరిధిలోని గిరిశిఖర గ్రామమైన గురిలోవలో బుధవారం కొట్టాం పిహెచ్‌సి ఆధ్వర్యాన వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టారు. జ్వరపీడితులకు రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, రోగాల నివారణపై వైద్య సిబ్బంది గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ టి.శంకర్రావు, ఆశా వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకంతో ప్రకృతి నాశనం

ప్రజాశక్తి-శృంగవరపుకోట

ప్లాస్టిక్ వాడకం వల్ల ప్రకృతి నాశనం అవుతుందని రవీంద్రభారతి పాఠశాల జోనల్ ఇన్‌ఛార్జి వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఉన్న రవీంద్రభారతి స్కూల్ యాజమాన్యం, విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. పాఠశాల నుంచి దేవి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ బ్యాగులు, కవర్లు వాడకం పూర్తిగా నిషేధించాలని, పేపర్ బ్యాగులు, కవర్లు వాడాలని కోరారు. కార్యక్రమంలో రవీంద్ర భారతి స్కూల్ ప్రిన్సిపల్ డి.శివకుమార్, సంతోష్, శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనుల పరిశీలన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలో సోంపురం, వేపాడలోని పాఠశాలల్లో చేపడుతున్న నాడు-నేడు రెండో విడత పనులను ఎంఇఒ పి.బాలభాస్కరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎపిఒ రామారావు

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని పిడిశిల గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎపిఒ సిహెచ్.రామారావు బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. నిర్ణీత కొలతల ప్రకారం పనిచేసి తగిన వేతనం పొందాలని సూచించారు. వేతనదారుల మస్తర్లను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్ర సహాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యాన పంటల లక్ష్యంలో భాగంగా 40 ఎకరాలకు గాను 27 ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తయిందని ఆయన చెప్పారు. మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తిచేయాలన్నారు.

జనసేనానిపై వాలంటీర్ల ఆగ్రహం

నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన

ధర్నా చేస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

'కథానాయకుడిగా పవన్ కల్యాణ్‌ను అభిమానించే వారిలో మేమూ ఉన్నాం. ఆయన వీరాభిమానులం. కానీ, ఆయన ఇప్పుడు చేసిన వ్యాఖ్యలపై సిగ్గు పడుతున్నాం. రాజకీయాలు చేయాలనుకుంటే.. మరోలా చేసుకోవాలి. ప్రజా సేవ చేస్తున్న మమ్మల్ని ఉగ్రవాదుల మాదిరి పోలుస్తున్నాడు. తక్షణమే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలి. లేకుంటే తగిన గుణపాఠం చెబుతాం..' అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వాలంటీర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఏలూరు సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ వాలంటీర్ల వ్యవస్థపై చేసిన వివాదస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ నియోజకవర్గంలోని వాలంటీర్లు బుధవారం విజయనగరం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. పవన్ పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని చెప్పులు చూపిస్తూ హెచ్చరించారు. వీరి నిరసనకు వైఎస్సార్‌సీపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు నాగమణి, జ్ఞానేశ్వరి, దేవి తదితరులు మీడియాతో మాట్లాడారు. తమకు వస్తున్న రూ.5 వేల గౌరవ వేతనం కోసం ఏ రోజూ ఆలోచించడం లేదని.. ప్రజలకు సేవ చేస్తున్నట్లు గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. వీరికి మద్దతుగా రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి డెరెక్టర్ సంగంరెడ్డి బంగారు నాయుడు, మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు మాట్లాడారు. వాలంటీర్లపై పవన్ కల్యాణ్ విషం చిమ్మితే సహించేది లేదని, ప్రజలంతా తిరగబడ తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్, నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఎంపిపి మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్‌ఛార్జిలు కృష్ణారావు, ముచ్చు శ్రీను, అల్లు చాణక్య, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గరివిడి : పవన్ కళ్యాణ్ వాలంటర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పాత సినిమా హల్ వరకు వాలంటీర్ల యూనియన్ ఆధ్వర్యంలో వాలంటీర్లంతా బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తప్పనిసరిగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి వాకాడ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కొనిసి కృష్ణ నాయుడు, వైస్ ఎంపిపి శ్రీరాములు నాయుడు, రాజు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పవన్‌కల్యాణ్ చిత్రపటానికి అభిషేకం చేస్తున్న జనసేన నాయకులు, కార్యకర్తలు

వైసిపి కుతంత్రాలకు వాలంటీర్లు బలికావద్దు

ప్రజాశక్తి-బొబ్బిలి

వైసిపి నాయకుల రాజకీయ కుతంత్రాలకు వాలంటీర్లు బలికావద్దని జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబు పాలూరి అన్నారు. జనసేన కార్యాలయం వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరాచకాలకు పాల్పడుతున్న కొంతమంది వాలంటీర్లను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ మాట్లాడారని చెప్పారు. వాలంటీర్లందరినీ వైసిపి నేతలు ఉసిగొల్పి పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలను కాల్చడం, చిత్రపటాలను చెప్పులతో కొట్టించడం సరికాదన్నారు. వాలంటీర్లను రాజకీయాలకు వాడుకోవడం దుర్మార్గమన్నారు. పవన్ కళ్యాణ్ ను అవినీతి, అక్రమాలకు పాల్పడే వైసిపి నేతలు, ఎమ్మెల్యేలు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ సొంత డబ్బులను కౌలురైతులకు పంచితే, అన్ని వర్గాల ప్రజలను ఎమ్మెల్యేలు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.దివ్య, ఎస్.గంగాధర్, ధనంజయ్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

గాంధీ విగ్రహానికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి, జనసైనికులు పాలాభిషేకం చేశారు. వాలంటీర్ వ్యవస్థను వైసిపి రాజకీయంగా వాడుకోవడం దుర్మార్గమని గిరడ అప్పలస్వామి అన్నారు. పవన్ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

గడపగడపకూ కరపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్యే జోగులు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జోగులు, విక్రాంత్

ప్రజాశక్తి - వంగర

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌లు అన్నారు. మండలంలోని రుషింగిలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే జోగులు, ఎమ్మెల్సీ విక్రాంత్‌లు సర్పంచ్ యలకల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి వివరించి బుక్లెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంతో అన్ని వర్గాల వారికి సమన్యాయం ఉంటుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుంటే సంక్షేమ పాలన చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. మరలా వైసిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జోష్యం పలికారు. ఈ కార్యక్రమంలో వంగర, వీర ఘట్టం ఎంపిపిలు ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, ధమలపాటి వెంకటరమణ, వైసిపి వంగర మండల కన్వీనర్ కరణం సుదర్శన రావు, నాయకులు యలకల శ్రీనివాసరావు, యలకల వాసు నాయుడు, ఎంపిడిఒ వి శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ బి సుందర రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సురక్షతో సత్వర సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-వేపాడ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు సత్వర సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలో వీలుపర్తి, వావిలపాడు గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులుంటే గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి డి.సత్యవంతుడు, జెడ్‌పిటిసి సేనాపతి అప్పలనాయుడు, వైస్ ఎంపిపి అడపా ఈశ్వరరావు, సర్పంచులు సేనాపతి లీల, బీల రాజేశ్వరి, మాజీ సర్పంచ్ జి.సత్యంనాయుడు, తహశీల్దార్ ప్రసన్నకుమార్, ఎంపిడిఒ బిఎస్‌కెఎన్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శులు ధనలక్ష్మి, కన్నంనాయుడు పాల్గొన్నారు.

పక్కాగా సర్వే నిర్వహించాలి

టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

వాలంటీర్లు వారికి కేటాయించిన 50 ఇళ్ల సర్వే పక్కగా నిర్వహించాలని టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం సీతారామునిపేట గ్రామ సచివాలయంలో ఆయన వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 20న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. గ్రామ సచివాలయ పరిధిలో సీతారాముని పేట, కొత్తపేట, గొర్లిపేట వాలంటీర్లు వారి 50ఇళ్ళు పక్కగా సర్వే జరిపి వివరాలు పొందుపర్చాలని సూచించారు. వారికి కావాల్సిన 11 రకాల సర్టిఫికెట్లు ఇవ్వడానికి అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి మిరప శాంతి కుమారి, కొత్తపేట అట్టాడ శ్రీను, మాజీ సర్పంచులు రాంబారికి రామారావు, నడుపూరు పరిశి నాయుడు, పిన్నింటి శ్రీను, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సమూల సంస్కరణలు

ప్రజాశక్తి- నెల్లిమర్ల

వైసిపి ప్రభుత్వం విద్యారంగంలో సమూల సంస్కరణలు తీసుకొచ్చిందని జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన 3,4,5 తరగతులకు ఆన్‌లైన్ క్లాసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద వాడికి విద్యను అందించాలనే చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎంపిటిసి మొయిద అక్కోజీ, విద్యాకమిటి చైర్మన్ బాలి శ్రీను, నాయుకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా అమ్మతల్లినాయుడు ఎప్పుడు ఎన్నికయ్యారో?

ప్రజాశక్తి-వేపాడ

నిరుజోగి అమ్మతల్లినాయుడు సింగరాయి గ్రామ సర్పంచ్‌గా ఎప్పుడు ఎన్నికయ్యారని టిడిపి నాయకులు ఆర్.సన్నిబాబు, టి.నాగరాజు, ఎన్.కామేష్ ప్రశ్నించారు. సింగరాయి దళిత కాలనీలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నడూ వార్డు మెంబరుగా కూడా ఎన్నికకాని నిరుజోగి అమ్మతల్లినాయుడు.. తనను తాను మాజీ సర్పంచ్‌గా ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. అమ్మతల్లినాయుడు తీరు వల్ల గ్రామంలో పార్టీకి చెడ్డపేరు వస్తోందన్నారు. కె.కోటపాడులో గతంలో వైసిపి కండువా వేసుకుని, మళ్లీ టిడిపిలో చేరానంటూ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఆయన తీరువల్ల పార్టీకి నష్టమని, ఇప్పటికైనా ఇటువంటి ప్రకటనలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

అంతర పంటలతో ఆదాయం

ప్రజాశక్తి- గరివిడి

మొక్కజొన్నలో అంతర పంటలతో అధిక ఆదాయం సంపాదించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగమణి తెలిపారు. మండలంలోని చందాపురం గ్రామంలో మొక్కజొన్నలో అంతర పంటలను ఆమె బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న సాలు మధ్యలో పెసలు, మినుములు, ఉలవలు, గోంగూర, తోటకూర, వేసుకొని ఆదాయం పొందవచ్చునని సూచించారు. దీని వల్ల కలుపు నివారణ కూడా అవుతుందన్నారు. గట్టులు చుట్టూ కంది, బంతి, చిక్కుడు, బెండ , బీరపాదుల వంటివి పెట్టడం వల్ల మొక్కజొన్నలో పురుగు ఉధృత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐసిఆర్‌పి సిడి రామకృష్ణ, రైతు నిలబోయిన అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

దోపిడీ పాలన పోవాలంటే మహిళలు చైతన్యం కావాలి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ

ప్రజాశక్తి -వేపాడ

రాష్ట్రంలో దోపిడీపాలన పోవాలంటే మహిళలంతా చైతన్యవంతం కావాలని టిడిపి రాష్ట్రకార్యదర్శి గొంపకృష్ణ అన్నారు. మండలంలో ఆకుల సీతంపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏ విధంగా అమాయక ప్రజల సొమ్మును దోసుకుంటుందో ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. రోజురోజుకు ధరలు పెంచుతూ, భూ కబ్జాలకు పాల్పడుతూ, ఇసుక వ్యాపారం ద్వారా సొమ్ము చేసుకుంటూ అన్యాయమని ఎవరైనా అడిగితే తప్పుడు కేసులు బనాయించి చిత్ర హింసలు పెడుతూ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేస్తోందని దుయ్యబటాట్టరు. మాయ మాటలు చెప్పి అధికారం చేపట్టిన నాటినుండి నేటి వరకు ప్రభుత్వ ఆస్తులు తాకట్టుపెట్టి తన సొంత సొమ్ములా బటన్ నొక్కి రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. యువతకు ఉపాధిలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ నరకాసురుడు పాలన పోతే తప్ప భావితరాలకు భవిష్యత్తు ఉండదని అన్నారు. అందరం చైతన్యవంతులుగా తయారై చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. టిడిపి అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో ఎంతమంది చదువుకున్నా వారందరికీ అమ్మ ఒడి అమలు, ఆడబిడ్డ నిధి నుండి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందజేయడం వంటి కార్యక్రమాలను మెన్ ఫస్ట్ లో పొందుపర్చినట్లు తెలిపారు. సమావేశంలో టిడిపి మండల అధ్యక్షుడు గొంప వెంకటరావు. ఎస్ కోట నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి. వేపాడ మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, అధ్యక్షుడు సేనాపతి గణేష్. సీతంపేట మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు మంచిన అప్పలసూరి, బల్లంకి టిడిపి మాజీ సర్పంచ్ జి నాగరాజు., సిరికి రమణ. తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

నలుగురు అరెస్టు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని ఉంగరాడ గ్రామంలో పబ్లిక్‌గా ఇంటి ఆవరణముందే బుధవారం పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1450 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఈ. శ్రీనివాసరావు తెలిపారు. అరెస్టు చేసిన వారిని కోర్టుకు హాజరు పరిచామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట స్థావరాలపై నిఘా ఉంచామన్నారు. ఈయనతో పాటు పోలీస్ సిబ్బంది మహేష్, శివకుమార్ ఉన్నారు.

కరెంటు స్తంభం పడి వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని బక్కునాయుడుపేటలో బుధవారం కరెంటు స్తంభం విరిగిపడి సబ్బి అప్పారావుకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా అకస్మాత్తుగా స్తంభం విరిగి పడటంతో ఆయనకు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయన్ను గ్రామస్తులు మెరుగైన వైద్యం కోసం విశాఖలోని కెజిహెచ్‌కు తరలించారు.

కడలికి జాతీయ 'ఐరావతం' అవార్డు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

ప్రకాశరావుకు అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

జరజాపుపేట గ్రామానికి చెందిన విశ్రాంత హెచ్ఎం, చిత్ర కారుడు డాక్టర్ కడలి ప్రకాశరావు మాస్టర్‌కి జాతీయ ఐరావతం అవార్డు లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చెందిన ఆదర్శ కళా నిలయం ఆధ్వర్యంలో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళా మందిర్‌లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయనకు ఐరావతం జాతీయ అవార్డును ప్రదానం చేశారు. మాష్టారును దుశ్శలువాతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మాస్టారుకు బంగారు తెలంగాణ జ్ఞాపిక, ప్రశంసాపత్రా నిచ్చి ఘనసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు చేరాల ప్రకాష్, నూరు చిత్రాల నిర్మాత డాక్టర్ రాంసత్యనారాయణ, న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, మూవీ, టివీ ఆర్టిస్ట్ డాక్టర్ ఆర్ మల్లిక్, ప్రముఖ నటి మలక్ పేట శైలజ, మేగ్నటిక్ ఆయుర్వేద, యోగా థెరఫీ డాక్టర్ పి.షణ్ముఖ శర్మ, సీనియర్ సినిమా నటులు డాక్టర్ అశోక్ కుమార్, సీనియర్ సినీ హీరోయిన్ డాక్టర్ దివ్యవాణి, సరస్వతీ ఉపాసకులు ఉమాదేవి, వర్ధమాన సినీ హీరోలు డి. విజయ్ భాస్కర్, కిరణ్ కుమార్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రకాశరావు మాస్టారుకు రెండు అవార్డులు రావడడం పట్ల పలువురు, గ్రామ పెద్దలు అభిమానులు, బంధువులు, మిత్రులు, అభినందనలు తెలిపారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బొబ్బిలి

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ చేశారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి జి.శశిభూషణరావు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జెసి రాజు, వి.శ్రీహరి, పూర్వ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం రాజా కళాశాల మైదానంలో పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటారు.

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM.
E.P. 529/2019 IN A.R.C.575/2014

BETWEEN:
M/s Shriram City Union finance ltd having its Registered office at 111, Angappa Naiken Street Chennai and having its Administrative office At No.3-6-478, 4th floor, Anand Estates, Liberty road, Himayath Nagar, Hyderabad, having its branch Office at Srikakulam represented by its GPA Sri. K.V.Ramana, Now Represented by its GPA Holder Sri. K.Vasu ..Decree Holder.

AND
Potnuru Srinivasa Rao & Another ..Judgment Debtor
R1. Potnuru Srinivasa Rao, S/o Malleswara Rao, R/o D.No.10-20, Kondaka Street, Rajam, Srikakulam District - 532127.
R2. Potnuru Satyavathi,W/o Srinivasa Rao, R/o D.No.10-20, Kondapaka Street, Rajam, Srikakulam District - 532127

వేలం ప్రకటన
ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో తేది 27-07-2023 ఉదయం గం|| 10.30 ని||ల నుండి సాయంత్రం 5 గం||ల మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

వేలం ఆస్థి వివరములు :
Srikakulam District, Rajam Sub-Registry, Rajam mandalam, Rajam village and Panchayat, southern side of Kondaka Street, RCC building consisting of ground and 1st floors bearing D.Nos. 1-20 & 10-21, Panchayat assessment No.1256, ward No.10, covered by S.No.109, measuring from East to West 15 feet 8 inches and North to South 86 feet total extent 152 Sq.yards, ground floor with plinth area of 553.42 Sq.feet & 1st floor 553.42 Sq.feet bounded by: **East:** Thatched house with back yard and front yard of Bore Rudrayya **South:** Immovable property of Balla Gumpa Swamy **West** :Tiled house and back yard of Y.Subba Lakshmi, **North:** Kondaka Veedhi Union Road and Canal.

DHR value : 30,00,000
Amine Value : 40,00,000/-
Hearing date : 27-07-2023
Further Hearing date : 10-08-2023

MANCHU JANARDHANA RAO, Advocate
Jami Thota, Visakha 'A' Colony, Srikakulam Town & Dist.
Ph. : 9849178948, 9704986271, 9866509590, 9849824246

ప్రజాశక్తి

శృంగవరపుకోట నియోజకవర్గ శాసన సభ్యులు
కడుబండి శ్రీనివాసరావు
జన్మదినోత్సవ ప్రత్యేక అనుబంధం

Advt. Feature

గురువారం 13-7-2023 విజయనగరం జిల్లా 8 పేజీలు

- శృంగవరపుకోట నియోజకవర్గంపై చెరగని ముద్ర
- గడపగడపకు ద్వారా 58 వేల కుటుంబాలను పలకరించిన కడుబండి
- జగనన్న మనసులో ఎమ్మెల్యేగా సుస్థిర స్థానం

ప్రజా సేవకై రాజకీయాల్లోకి

ఆయన రాజకీయాలకు కొత్త ...అమెరికాలో ఉద్యోగం.. స్థానికేతరుడు.... కుల్లు రాజకీయాలు ఆకళింపు చేసుకోగలడా? చీకటి కుతంత్రాలు మధ్య ఇమడగలడా? అసలు ఎమ్మెల్యేగా రానించగలడా? నిన్నటి వరకు ఆయన పట్ల ఎన్నో చర్చలు... అభిప్రాయాలు... కానీ నాలుగేళ్ల ఎమ్మెల్యే ప్రస్థానంలో అవన్నీ పటాపంచలయ్యాయి.. అధినేత మనసు గెలిచిన ఎమ్మెల్యేల సరసన సుస్థిర స్థానాన్ని సంపాదించారు. నియోజకవర్గంలో 86,234 కుటుంబాలకు 57,321 కుటుంబాలను తన ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ప్రజల మనసులు గెలుచుకున్నారు. సంక్షేమ పథకాలతో పాటు కష్టంలో ఉన్న ఎంతో మందికి ముఖ్య మంత్రి సహాయనిధి అందజేసి, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నారు. విలాస వంతమైన జీవితాన్ని వదిలి...అనునిత్యం సాధారణ జనం మధ్య తిరుగుతూ, జనంతో పాటు...జగనన్న మనసు గెలిచిన ఎమ్మెల్యే అయ్యారు. ఆయనే శంగవరపకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు. ఎమ్మెల్యేగా ప్రజలందరి అభిమానాన్ని సంపాదించిన కడుబండి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి - జామి

ఐఎఎస్ సాధించి ప్రజలకు సేవ చేయాలని సివిల్స్ కోచింగ్‌కు వెళ్లారు. అదే సమయంలో అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో ఎం.టెక్ సీటు రావడంతో అటు వైపు మొగ్గు చూపారు. అక్కడే ఐటి నిపుణుడిగా మంచి స్థానానికి ఎదిగారు. సుదూరంగా ఉన్నా పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలన్న ఆకాంక్ష బలంగా ఉండటంతో అడపాదడపా అభివృద్ధి (మిగతా..4లో)

అభివృద్ధికి ఎనలేని కృషి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- నాలుగేళ్లలో నియోజకవర్గానికి సుమారుగా రూ.2500 కోట్లు
- సంక్షేమ పథకాల అమల్లో ముందంజ

ప్రజాశక్తి - జామి, శృంగవరపుకోట, వేపాడ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క శృంగవరపుకోట నియోజకవర్గంలోనే సంక్షేమం-అభివృద్ధి కోసం రూ.2500 నుంచి రూ.3వేల మధ్య కోట్లు ఖర్చు చేయడం విశేషం. ముఖ్యమంత్రికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన ప్రజాపక్షంగా సాగించాలన్న సంకల్పంలో భాగంగా ఎస్.కోటను ఎమ్మెల్యే అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలూ కృషి చేస్తున్నారు. అలాగే ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారు. ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.364 పనులకు గాను రూ.113 కోట్లు ఖర్చు కాగా, ఆర్అండ్‌బి శాఖ ద్వారా 10 పనులకు రూ.52 కోట్లు విడుదల అయ్యాయి. మరోవైపు గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 583 పనులకు రూ.79 కోట్లు విడుదలయ్యాయి. విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రతి పేదవాడు ఉన్నతస్థాయికి ఎదిగేలా అధిక నిధులు కేటాయిస్తున్నారు. నియోజక వర్గంలో నాడు -నేడు కింద ప్రభుత్వ బడుల్లో 182 పనులకు రూ.35.5కోట్లు, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 11 పనులకు రూ. 25.5 కోట్లు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఇరిగేషన్ శాఖ ద్వారా 319 పనులకు రూ.39కోట్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 3138 పనులకు రూ.548కోట్లు ఖర్చు చేశారు. ఇలా నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి పనులకు రూ.సుమారుగా 3వేల కోట్లు నిధులు కేటాయించారు.

గడప గడపలో ముందు...

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేపడుతున్న గడప గడపకూ ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. ప్రజల వద్దకు వెళ్లి వారి సాదక బాధకాలు తెలుకోవడంలో ఎమ్మెల్యే ముందువరుసలో ఉన్నారు. నియోజకవర్గంలో 86,234 కుటుంబాలకు గానుఇప్పటి వరకు 58 వేల కుటుంబాలను ఎమ్మెల్యే గడప గడప కార్యక్రమం ద్వారా పలకరించి వారి సమస్యలు విన్నారు. గ్రామాల్లో ప్రధాన సమస్యలు గుర్తించి, వాటిని

అభివృద్ధి పని	పనుల సంఖ్య	నిధులు (కోట్లు)
నూతన సచివాలయాలు	104	37.85
సి సి రోడ్లు	102	35.77
రైతు భరోసా కేంద్రాలు	97	21.14
వెల్ నెస్ సెంటర్లు	85	14.88
బల్క్ మిల్క్‌సెంటర్లు	96	15.50
డిజిటల్ లైబ్రరీలు	41	6.56
	మొత్తం	131.70

శృంగవరపుకోట నియోజక వర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎనలేని కృషి చేస్తున్నారు. గత నాలుగేళ్లలో ఎమ్మెల్యే కీలక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎప్పటి నుంచో విశాఖ-అరుకు రోడ్డు అభివృద్ధికి నోచుకోక, రోడ్డు ప్రమాదాల బారిన ఎందరో మృతి చెందిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే రూ.20కోట్లు నిధులు మంజూరుకు కృషి చేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కొత్తవలస ఆర్‌ఒబి నిర్మాణ పనులు చేపట్టారు. నియోజక వర్గంలో 7 పనులకు గానూ, రూ.11.90 కోట్లు నిధులు మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో రూ.99 కోట్లు మంజూరు చేయించి, తాగునీటి సమస్య పరిష్కారానికి పాటుపడ్డారు. ఎస్.కోట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధిలో భాగంగా 100 పడకల ఆస్పత్రి మంజూరు చేసి, పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. నియోజకవర్గంలో 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేయగా, రూ.8 కోట్లు నిధులతో వాటిని నిర్మిస్తున్నారు.

ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నారు.

కాల్ సెంటర్ ద్వారా సమస్యలు గుర్తింపు

నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు. రాబోయే ఏడాదిలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకొచ్చేలా ప్రజల ఆదరాభిమానాలు పొందుతామని, ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే ఎమ్మెల్యే ధ్యేయం

లక్కవరపుకోట ఎంపిపి గేదెల శ్రీనివాసరావు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పనిచేస్తున్నారని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కడుబండి పుట్టినరోజు సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని విషయాలు ఆయన మాటల్లోనే... గ్రామ అభివృద్దే ధ్యేయంగా ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పనిచేస్తున్నారు. గత పాలకులకు ఆయనకు అభివృద్ధిలో చాలా తేడా కనిపిస్తుంది. మండలంలోని గ్రామాలతో పాటు విశాఖ - అరకు జాతీయ రహదారి, పారిశ్రామిక ప్రాంతంగా విస్తరిస్తున్న ఈ మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. మండలంలోని ప్రజలందరికీ అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. శాశ్వతమైన పనులు చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా తాగునీటి కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. నిరంతరం తాగునీరు ఇవ్వాలనేదే ఆయన ఉద్దేశ్యం. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చురుకైన పాత్ర వహించి రాష్ట్రంలోనే ఉత్తమ ఎమ్మెల్యేగా పేరుగాంచారు. మండల ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నదే ఆయన ఆలోచన. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు.

ఎస్.కోటకు కడుబండి పదో రత్నం

వైసిపి జామి మండల కన్వీనర్ జి.రవికుమార్

ప్రజాశక్తి - జామి

రాష్ట్ర ప్రజలకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు ఇచ్చి, ఎస్‌కోట నియోజకవర్గానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావును పదో రత్నంగా పంపించారని వైసిపి మండల కన్వీనర్ జి.రవికుమార్ అన్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రజాశక్తి ప్రత్యేక సంచిక ఇంటర్వ్యూలో రవికుమార్ ఎమ్మెల్యేతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. నీతి నిజాయితీ గల పాలన అందిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారు. బేసజాలు లేకుండా, చిన్న పెద్ద అన్న తారతమ్యాలు లేకుండా అందరితో కలిసిపోయే స్వభావం ఎమ్మెల్యే సొంతం. ఎమ్మెల్యే హోదాలో ఎక్కడో సిటీల్లో ఉంటారన్న భావనను రూపుమాపి, ప్రజల మధ్య అనునిత్యం తిరుగుతూ, ప్రజా సేవ చేస్తున్న నాయకుడుగా గుర్తింపు పొందారు. తెల్లవారి 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రజా కార్యక్రమంలో ఉంటూ, సమస్యలపై స్పందించిన తీరు అభినందనీయం. జిల్లాలోనే అత్యధికంగా ముఖ్య మంత్రి సహాయ నిధి తీసుకొచ్చి, పేదలను ఆదుకున్న ఎమ్మెల్యేగా కష్టబడి పని చేస్తూ పేదలకు అండగా ఉంటున్నారు. విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ, నాడు - నేడు పనులు ద్వారా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయిన సందర్భంలో నియోజకవర్గంలోని ఆఖరు గింజ వరకు కొనుగోలు చేసేలా కృషి చేశారు. సమస్యలపై అమరావతి స్థాయిలో పని చేస్తూ, ప్రజలకు చేరువగా ఉన్న శాసన సభ్యులుగా గుర్తింపు సాధించి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారు.

పుట్టింది పల్లె ప్రాంతమే అయినా...అగ్రరాజ్యంలో స్థిరపడిన అసాధారణ వ్యక్తి ఆయన. నెలకు కోట్లలో ఆదాయం ఇచ్చే సాఫ్ట్ వేర్ కంపెనీలను, అమెరికాలోని సంపన్న లైఫ్ స్టైల్‌ను తృణ ప్రాయంగా వదిలేశారు. రాజకీయాల ద్వారా ప్రజలకు ఏదో మంచి చెయ్యాలన్న తపన ఆయన్ని అన్ని వదిలేసి పుట్టిన ప్రాంతానికి వచ్చేలా చేసింది. ఆయనెవరో కాదు.. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తి ప్రత్యేక సంచికలో ప్రజలకు తెలియని మరిన్ని విషయాలు...

రూ.కోట్ల ఆదాయం వదులుకుని.. సామాన్య జీవితం

ప్రజాశక్తి - జామి, శృంగవరపుకోట

అందరిలాగే వ్యవసాయ కుటుంబం నుంచి ఉన్నత చదువులు కోసం అమెరికా వెళ్ళిన వ్యక్తి ఆయన. అమెరికా వెళ్ళిన అనతి కాలంలోనే సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పేరుగాంచారు. అంతటితో ఆగని ఆయన అక్కడే ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని స్థాపించి కోట్ల రూపాయలు సంపాదించారు. సతీమణి అమెరికాలో కేన్సర్ స్పెషలిస్ట్ కావడం, ఇద్దరు పిల్లలను మెడిసిన్ చదివిస్తూ, అక్కడే స్థిరపడ్డారు. అమెరికాలో 20 ఎకరాలు సొంత ఇల్లు నిర్మించుకుని విలాసవంతమైన జీవితాన్ని అనుభవించే కుటుంబాల్లో కడుబండి ఒకరు. కానీ పుట్టిన దేశానికి, కన్న ప్రాంతానికి ఏదో చేయాలన్న ఆశయం. పిన తండ్రి మాజీ ఎమ్మెల్యే



గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వంగపండు నారాయణ అప్పలనాయుడు వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లో ప్రజా సేవ చేయాలని అనుకున్నారు. అనుకున్నదే తడువుగా, అగ్రరాజ్యంలో అన్ని వదిలేసి, దేశానికి వచ్చేసిన వ్యక్తి కడుబండి. అందరిలాగే ఆయన కూడా ఒక రాజకీయ పార్టీలో చేరి, ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అక్కడ ఓటమి చవిచూసినా, దృఢ సంకల్పంతో వెనకడుగు వేయకుండా అలుపెరగని ప్రయత్నం చేసి, నేడు ఎస్. కోట ఎమ్మెల్యేగా ప్రజలకు అందుబాటులో ఉంటున్న శాసన సభ్యులుగా ప్రజల మనసు గెలిచారు. సంపన్న లైఫ్ స్టైల్‌ను వదిలేసి, ఓ సాధారణ వ్యక్తిగా ప్రస్తుతం కొత్తవలసలో ఇల్లు కట్టుకుని అక్కడ నుంచి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అమెరికా ఎమ్మెల్యే అని ప్రత్యర్థుల మాటలను మటుమాయం చేస్తూ, నియోజక వర్గంలో 80 శాతం కుటుంబాలను నేరుగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకుని, జగన్మోహన్‌రెడ్డికి అత్యంత ఇష్టమైన వ్యక్తిగా పని చేస్తున్నారు.

సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దంపతులు

సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాటామంతీ



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు



మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే





టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డితో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దంపతులు



జగనన్న సురక్షలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

రాజకీయ ప్రస్థాన చిత్రమాలిక



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



గడపగడపకు కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండి

విశాఖ ఎమ్‌పి ఎంవివి సత్యనారాయణతో ఎమ్మెల్యే కడుబండి

జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో కలిసి నూతన భవనాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ; ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

ప్రజా సేవకై రాజకీయాల్లోకి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలపై దృష్టి పెట్టేవారు. పరిచయం ఉన్న పలువురు ఐఎఎస్‌ల ద్వారా సొంతూరితోపాటు పొరుగు గ్రామాల అభివృద్ధికీ పాటు పడేవారు. అయినా ఇంకా ఏదో చేయాలన్న పట్టుదలతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. సుమారు పాతికేళ్లు అగ్రరాజ్యం అమెరికాలో విలాసవంతమైన జీవితాన్ని గడిపిన ఆయన నేడు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ...అధినేత మెచ్చిన ఎమ్మెల్యేగా సుస్థిర స్థానాన్ని సంపాదించారు. గడప గడప కార్యక్రమాన్ని ఎంతో పట్టుదలతో నిర్వహిస్తూ...రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన ఎమ్మెల్యేల సరసన నిలిచారు.

వ్యవసాయ కుటుంబం నుంచి అగ్రరాజ్యంలో ఐటి నిపుణులుగా

దత్తిరాజేరు మండలంలోని గుచ్చిమి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్వగ్రామం. రైతు కుటుంబానికి చెందిన కడుబండి రామునాయుడు, సింహాచలం దంపతులకు ఆయన మొదటి సంతానం. తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో ఉన్నతమైన విద్య అభ్యసించాలని కోరుకునే వారు. సొంతూరులో ఐదోతరగతి పూర్తయ్యాక పొరుగున ఉన్న మరడాంలో హైస్కూల్ విద్య పూర్తిచేశారు. తర్వాత విజయనగరంలోని ఎంఆర్ కాలేజీలో ఇంటర్.. కాకినాడ జెఎన్‌టియులో ఇంజినీరింగ్ చదివారు. ఐఎఎస్ కావాలని హైదరాబాద్‌లోని ఆర్‌సి రెడ్డి కోచింగ్ సెంటర్‌లో చేరారు. అదే సమయంలో అమెరికాలోని టెక్సాస్ యూనివర్సిటీలో ఎంఎస్ (ఎంటెక్) సీటు కోసం దరఖాస్తు చేయడంతో స్కాలర్ షిప్ కోటాలో సీటు వచ్చింది. దీంతో కోచింగ్ పూర్తి కాకుండానే అమెరికాకు పయనమయ్యారు.

ఎన్నో అనుభవాలు... మరెన్నో ఎదురుదెబ్బలు

ఎమ్మెల్యేగా ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం అంటే... కష్టబడి పని చేయాలి...కానీ ప్రస్తుత రాజకీయాల్లో అంత సులువు కాదు. ప్రజాసేవ చేయడం ఒక భాగమైతే...ప్రత్యర్థుల రాజకీయాలను తట్టుకుని పని చేయడం మరో భాగం...వీటన్నింటినీ తట్టుకుని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు తగ్గట్టు...పని చేయడానికి ఎంతో కష్టబడాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలోనే అధినేత ఆదేశాల మేరకు గడప గడప కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో చేపట్టారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారుగా 58 వేల గడపలకు వారి యోగ క్షేమాలు తెలుకున్నారు. మిగతా ఇళ్లను కూడా కలవనున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో చేరువ

నియోజకవర్గంలో ఎన్నో కుటుంబాలు అనారోగ్య సమస్యలతో పాటు...కష్ట కాలంలో ఉన్నారు. వీటికి కొంత చేదోడు కావాలంటే...ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక్కటే మార్గమని భావించి, నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారుగా రూ.9కోట్లు వరకు నిధులు తెప్పించి, బాధితులకు అండగా నిలిచారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా చేపట్టారు. జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో ప్రజలకు మరింత సేవ చేయాలన్న తపన ఆయనలో రోజురోజుకూ పెరుగుతోంది. ఆదిశగానే ఆయన పయనం సాగుతోంది.

ఎమ్మెల్యే కడుబండి బయోడేటా

పేరు : కడుబండి శ్రీనివాసరావు
వయసు : 57ఏళ్లు
తల్లిదండ్రులు : రామినాయుడు, సింహాచలం
స్వగ్రామం : గుచ్చిమి, దత్తిరాజేరు మండలం
ప్రస్తుత నివాసం : అర్ధన్నపాలెం, కొత్తవలస
ప్రాథమిక విద్య : ఐదో తరగతి వరకు గుచ్చిమి పాఠశాల, ఆరు నుంచి పదో తరగతి మరడాం జెడ్‌పి హైస్కూలు, ఇంటర్ విజయనగరం ఎంఆర్ కాలేజి
ఉన్నత విద్య : బిటెక్ (జెఎన్‌టియు కాకినాడ), ఎంటెక్ టెక్సాస్ యూనివర్సిటీ, అమెరికా
భార్య : మధు
పిల్లలు : కుమార్తె అనీషా, కుమారుడు నీరజ్

స్వచ్ఛమైన పల్లె భాష

సాధారణంగా అందరూ ఆయనను ఎన్ఆర్ఐ అని అనుకుంటారు. ఉన్నత చదువు, ఉద్యోగం, వ్యాపారాల నిమిత్తం అమెరికాలో స్థిరపడినా ఇంజినీరింగ్ వరకు ఇక్కడే చదివారు. సుదీర్ఘ కాలం గజపతినగరం ఎమ్మెల్యేగా పని చేసిన వంగపండు నారాయణ అప్పలనాయుడు, సమితి ప్రెసిడెంట్‌గా పనిచేసిన కడుబండి చిన సూర్యనారాయణ ఈయన కుటుంబానికే చెందిన వారు కావడంతో చిన్న నాటి నుండే పల్లె రాజకీయాలపై మక్కువ ఉండేది. అమెరికాలో ఉన్న సమయంలో ఇక్కడ స్నేహితులైన ఐఎఎస్‌ల సహకారంతో సొంతూరితో పాటు పక్క గ్రామానికి చెందిన 200 ఎకరాలకు సాగునీరు అందేలా పోతులగెడ్డపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేశారు. ప్రత్యక్ష రాజకీయాల వైపు మొదట్లో ఆయనకు అంత ఆసక్తి లేదు. 2009లో పెదనాన్న వంగపండుకు గజపతినగరం ఎమ్మెల్యే టిక్కెట్ రాలేదు. ఆర్‌సి రెడ్డి కోచింగ్ సెంటర్‌లో ఉన్నప్పుడే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డితో ఏర్పడిన పరిచయంతో పెదనాన్న టిక్కెట్ విషయమై చర్చించినా ఫలితం దక్కలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పెద నాన్న పోటీకి సిద్ధపడుతున్న నేపథ్యంలో పలువురు కార్యకర్తలు కడబండిని పోటీ చేయాలని ఒత్తిడి చేశారు. స్వతంత్రంగా పోటీ చేయడం ఇష్టం లేక ప్రజారాజ్యం పార్టీ తరుపున 2009 ఎన్నికల్లో గజపతినగరం నుంచి అనివార్యంగా పోటీ చేశారు. వైఎస్ కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యంతో వైసిపిలో చేరారు. ఈనేపథ్యంలోనే ఎస్.కోట నుంచి పోటీకి దిగారు. ఆయనపై ఉన్న అభిమానంతో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారు. ఈ నాలుగేళ్ల పాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. గడప గడపకూ వెళ్తూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు.

Happy Birthday
శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
ఎస్.అప్పలనాయుడు
జెడ్‌పిటిసి
వి.వి.చినరామినాయుడు
డిసిసిబి ఛైర్మన్
ఎం.కస్తూరి
ఎఎంసి ఛైర్మన్
ఎం.జగ్గుబాబు
వైసిపి మండల పార్టీ అధ్యక్షులు
డి.సత్యవంతుడు
ఎంపిపి, వేపాడ మండలం
అడపా ఈశ్వరరావు
ఎంపిటిసి, ఆకులసీతంపేట
పి.వి.రమణ
ఎంపిటిసి, అరిగిపాలెం
ఆర్.రాజేష్
ఎంపిటిసి, ఆతవ
సుంకరి రమణమ్మ
సర్పంచ్, ఆకులసీతంపేట
దుల్ల లక్ష్మి
సర్పంచ్, అరిగిపాలెం
గొంప వేమనరాము
సర్పంచ్, ఆతవ
డి.లక్ష్మి
సర్పంచ్, ఓబలయ్యపాలెం
డి.ముత్యాలమ్మ
వైస్ ఎంపిపి-2
సిహెచ్.పద్మావతి
నెట్ కేఫ్ మెంబర్
అడపా ఈశ్వరరావు
ఎంపిటిసి, గుడివాడ
పి.వి.రమణ
ఎంపిటిసి, జాకేరు
ముత్యాలమ్మ
ఎంపిటిసి, కెజి పూడి
బల్లంకి వరలక్ష్మి
సర్పంచ్, బల్లంకి
కర్రి యశోద
సర్పంచ్, బానాది
కోలా సతీష్
సర్పంచ్, చామలాపల్లి
ఎం.జగన్నాథం
సర్పంచ్, పికెఆర్ పురం
ఎం.అర్జునమ్మ
సర్పంచ్, వేపాడ
ఎన్.వెంకటరావు
మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు
ఆకుల సత్యనారాయణ
ఎంపిటిసి, సోంపురం
శానాపతి లక్ష్మి
ఎంపిటిసి, వల్లంపూడి
గాడి గంగతల్లి
ఎంపిటిసి, వేపాడ
బి.రామునాయుడు
సర్పంచ్, చిన్నగుడిపాలెం
దండుపాటి ముత్యాలమ్మ
సర్పంచ్, డి.ఆర్.పేట
మిడతాన గోపాలస్వామి
సర్పంచ్, గుడివాడ
వి.వి.వి.ఎస్.ఎస్.ఎన్.శర్మ
సర్పంచ్, రామస్వామిపేట
దుల్ల మహేష్
వైసిపి సీనియర్ నాయకులు
బీల సతీష్
వైసిపి సీనియర్ నాయకులు
పిల్లా లక్ష్మి
ఎంపిటిసి, బొద్దాం
వి.వి.చినరామినాయుడు
ఎంపిటిసి, ఎంకెఆర్ పురం
హెచ్.లక్ష్మి
ఎంపిటిసి, చామలాపల్లి
వంటాకు రాములమ్మ, సర్పంచ్
వంటాకు శ్రీను, ఉప సర్పంచ్
జగ్గయ్యపేట
బుద్ధ చిన్నమ్ములు
సర్పంచ్, జాకేరు
పాతబోయిన పెంటమ్మ
సర్పంచ్, కరకవలస
నిరుజోగి వెంకటరావు
సర్పంచ్, సింగరాయి
బోజంకి శ్రీను
మండల జెసి అధ్యక్షులు
ఈర్ల సన్యాసినాయుడు
మండల వ్యవసాయ కమిటీ గౌరవ అధ్యక్షులు
చిన్నమ్ములు
ఎంపిటిసి, నల్లబెల్లి
డి.ముత్యాలమ్మ
ఎంపిటిసి, పికెఆర్ పురం
వి.వి.చినరామినాయుడు
ఎంపిటిసి, చినగుడిపాలెం
జి.బంగారయ్య
సర్పంచ్, కె.జి.పూడి
నౌపడ అరుణ
సర్పంచ్, కొంపల్లి
చెలిబోని ముసలినాయుడు
సర్పంచ్, కెఆర్ పేట
ఎం.గంగరాజు
సర్పంచ్, సోంపురం
డి.గంగునాయుడు
వైసిపి సీనియర్ నాయకులు
మెలిపాక రమణ
వైసిపి సీనియర్ నాయకులు
హెచ్.లక్ష్మి
ఎంపిటిసి, డిఆర్ పేట
రావివరపు రాజేష్
ఎంపిటిసి, సింగరాయి
రుద్ర అంజలి
సర్పంచ్, వల్లంపూడి
బీల రాజేశ్వరి
సర్పంచ్, వావిలపాడు
నాగిరెడ్డి కనకరాజు
సర్పంచ్, ముకుందపురం
జి.దేవి
సర్పంచ్, ఎన్.కె.ఆర్.పురం
నాగిరెడ్డి సూర్యకుమారి
సర్పంచ్, నల్లబెల్లి
బొద్ద అప్పలనాయుడు
వైసిపి సీనియర్ నాయకులు
వేపాడ మండలం
విజయనగరం జిల్లా

Happy Birthday
స్నేహశీలి, సహృదయులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,
మా ప్రియతమ నాయకులు, శృంగవరపుకోట శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
ఒబ్బిన నాయుడు
వైఎస్ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు
కర్రి శ్రీను
వైస్ ఎంపిపి, కొత్తవలస
గొరపల్లి శివ
పిఏసిఎస్ అధ్యక్షులు, కొత్తవలస
మచ్చ ఎర్రయ్య రామస్వామి
సర్పంచ్, కొత్తవలస గ్రామ పంచాయతీ, కొత్తవలస మండలం
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారు
ఎమ్మెల్యే,
శృంగవరపుకోట నియోజకవర్గం
పెనగంటి మంగవేణి
ఉపసర్పంచ్, కొత్తవలస మేజర్ గ్రామ పంచాయతీ
బోదల సురేష్‌కుమార్
మాజీ సర్పంచ్, కంటకాపల్లి, వైసిపి నాయకులు
పెనగంటి చెల్లయ్య
మాజీ వార్డు మెంబర్, కొత్తవలస పంచాయతీ, వైసిపి నాయకులు, పెనగంటి కొంపలు
ఆదిరెడ్డి నాయుడు
వైసిపి నాయకులు,బలిఘట్టం గ్రామం, కొత్తవలస మండలం
వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు - కొత్తవలస మండలం విజయనగరం జిల్లా

సమగ్ర ప్రణాళికతోనే అభివృద్ధి

అన్నదాత ఆర్థిక పరిపుష్టి సాధించడంతోనే ఏ ప్రాంత అభివృద్ధి అయినా సాధ్యమవుతుంది. ఇందులో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రభుత్వ నిర్ణయాలు కూడా వ్యవసాయాభివృద్ధికి పాటుపడే అన్నదాతకు అండగా ఉండేలా తీసుకోవాలి. ఈ నేపథ్యంలోనే మండల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతయినా ఉంది. వాస్తవానికి మండలంలో అత్యధిక ప్రజలు వ్యవసాయ ఆధారితంగానే జీవనం సాగిస్తున్నారు. చిన్న, సన్నకారు రైతులు అధికం కావడంతో వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్న వారే ఎక్కువ. కూలి పనులు, క్వారీ కార్మికులుగా కాయకష్టం చేసుకున్న వారు కూడా వేలల్లోనే ఉన్నారు. విద్య, వైద్యం, ఉపాధిపై దృష్టిసారించాల్సి ఉంది. ఇలాంటి తరుణంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే తప్ప అభివృద్ధి బాటలు వేయడం అసాధ్యం. ఈ నేపథ్యంలో మండల అభివృద్ధికి అవకాశాలు, పాలకులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది....



ప్రజాశక్తి-జామి

జామి మండలంలో 14,855 కుటుంబాలున్నట్లు 2011 జనాభా లెక్కలు చెబుతున్నాయి. నేటికీ 18,578 తెల్లరేషన్ కార్డులున్నాయంటే, మండలంలోని దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం ఒక పెద్ద పరిశ్రమ. ప్రభుత్వ విధానాలతో ఆ వ్యవసాయం రోజురోజుకూ కనుమరుగవుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయాభివృద్ధికి ప్రణాళికా బద్ధంగాపాటు పడితే, మండల సమగ్రాభివృద్ధి సాధ్యమై తీరుతుంది. ఖరీఫ్ సాగుకు ప్రభుత్వం పెద్దపీట వేసి, మండలంలోని అన్ని ప్రాంతాలకు సాగునీటి అందించే చర్యలు వేగవంతం చేయాలి. తాటిపూడి ఆయకట్టు స్థిరీకరణ కృషి చేయాలి.

సాగుకు ప్రోత్సాహం అందిస్తే..

జామి మండలంలో ముఖ్యంగా వరి, కూరగాయలు, మామిడి సాగు ఆధారంగా రైతులు జీవనం సాగిస్తున్నారు. వరికి ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతుధర రైతులకు గిట్టుబాటు కావడం లేదు. కూరగాయలు పండించే రైతులకు సైతం గిట్టుబాటు ధర రాలేదు. ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతు బజార్లు నిర్వహించడం, కూరగాయల నిల్వలకు శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేయడంపై పాలకులు దృష్టిసారించాలి. మామిడి ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలి. ఈ ప్రాంతంలో పండిన మామిడిలో అధిక భాగం ఢిల్లీ, కోల్‌కత్తా వంటి ప్రాంతాలకు ఎగుమతి అవుతుంటాయి. అక్కడ వ్యాపారులు చెప్పిన ధరకే రైతులు సరుకు ఇచ్చేయాల్సి వస్తోంది. ఒక్కోసారి మామిడి బుట్టకు కనీసం రూ.100 కూడా రాని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ ప్రాంతంలో మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పితే, ఇక్కడ రైతాంగానికి లబ్ధిచేకూరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

24 గంటల వైద్యం

మండల ప్రజలకు అత్యవసర వైద్యం అవసరమైతే జిల్లా కేంద్రాస్పత్రి లేదా విశాఖ కెజిహెచ్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. జామి, అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని సౌకర్యాలు మెరుగుపరిస్తే కొంతవరకు ప్రజలకు ఇబ్బందులు తొలగుతాయి. ఇప్పటి వరకు పిహెచ్‌సి కేవలం ప్రాథమిక చికిత్సల కేంద్రాలుగానే ఉంటున్నాయి. మలేరియా, టైఫాయిడ్ జ్వరాలకు కూడా పిహెచ్‌సి కన్నా, ఆర్ఎంపిలనే ఆశ్రయిస్తున్నారు. అత్యధిక డోస్‌ల యాంటీబయాటిక్ మందులు వినియోగంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న వారు అత్యధికం. ఒక్కో పిహెచ్‌సిలో కనీసం పది పడకలు అందుబాటులో ఉండి, వైద్యులు నిరంతరం పర్యవేక్షణ ఉంటే సామాన్యులకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలుగుతుంది. మెరుగైన వైద్యాన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందించగలిగితే, ఈ ప్రాంత వ్యవసాయధారిత కుటుంబాలకు అంతకన్నా, చేసిన మేలు మరొకటి ఉండదు. వీటిపై ఆస్పత్రుల అభివృద్ధి కమిటీలతోపాటు మండల ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భౌగోళిక స్వరూపం

మొత్తం భూమి	31,135.63 ఎకరాలు
పల్లం	13,355 ఎకరాలు
మెట్టు	10,853 ఎకరాలు
ప్రభుత్వ భూమి	6,926 ఎకరాలు

మండల స్వరూపం

పంచాయతీలు	25
రెవెన్యూ గ్రామాలు	28
మొత్తం కుటుంబాలు	14,855
జనాభా	58,066
పురుషులు	28,987
మహిళల	29,079
దళితులు	7091
గిరిజనులు	522
ప్రభుత్వ పాఠశాలలు,	
అంగన్‌వాడీ కేంద్రాలు	76
ప్రాథమిక పాఠశాలలు	39
ప్రాథమికోన్నత పాఠశాలలు	05
ఉన్నత పాఠశాలలు	06

రేషన్‌కార్డు వివరాలు

మొత్తం కార్డులు	18,578
అంత్యోదయ	1134
తెల్లరేషన్	17,419

నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధికి..

మండలంలో డిగ్రీలు, పీజీలు, పాలిటెక్నికల్, ఇంజినీరింగ్ పట్టాలు పొంది నిరుద్యోగులుగా ఉన్నవారు వేలాది మంది ఉన్నారు. వీరంతా స్వయం ఉపాధి పొందేలా ప్రతి సచివాలయంలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కేంద్రాలు నిర్వహించడం, మండల కేంద్రంలో శాశ్వత శిక్షణ కేంద్రాలు నెలకొల్పి, తద్వారా శిక్షణ పొందిన వారికి బ్యాంకు లింకేజీలతో రుణాలు ఇప్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలి. తద్వారా వందలాది మందికి ఉపాధి లభిస్తుంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించాల్సి ఉంది.

జామి మండల కేంద్రం

విద్య దూరభారం

విద్యారంగంలోనూ మండలం వెనుకబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అమ్మఒడి వంటి కార్యక్రమాలతో ఏడాదికి రూ.14 వేలు అందిస్తుంది. నాడు-నేడు కార్యక్రమాలతో అన్ని ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తోంది. ఇవన్నీ ప్రభుత్వ బడులకు పిల్లలను పంపించే ందుకు దోహదపడతాయి. కానీ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా ఎల్‌కెజి నుంచి రెండో తరగతి వరకు గ్రామ బడిలో ఉంచి, మూడు నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులను హైస్కూల్లో విలీనం చేస్తున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటి వరకు చదువుకున్న వారు కూడా ఇకపై చదువులు మానేసి డ్రాపౌట్లుగా మారే అవకాశం ఎక్కువగా ఉంది. ఎందుకంటే ఓ గ్రామం నుంచి హైస్కూల్‌కు వెళ్లాలంటే సుమారుగా 5 నుంచి 10 కిలో మీటర్లు వెళ్లాల్సి వస్తుంది. దీంతో మూడు, నాలుగు, ఐదు తరగతులు చదువుతున్న చిన్నారులను హైస్కూల్‌కు పంపడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో డ్రాపౌట్స్ పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తాజాగా విలీన ప్రక్రియతో ఈ ఏడాది ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థులు తగ్గిపోవడమే అందుకు నిదర్శనం. మరోవైపు విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.

విజయరామసాగర్ కార్యరూపం దాల్చేదెప్పుడు?

ఎమ్మెల్యేపై రైతుల ఆశలు

ప్రజాశక్తి -వేపాడ

సుమారు 30 ఏళ్ల కావస్తున్నప్పటికీ విజయరామసాగర్ ప్రాజెక్టు నిర్మాణం మాత్రం ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా శంకుస్థాపన చేయడమే తప్ప పనులు చేపట్టేందుకు నిధులు విడుదల చేయడం లేదు.

వేపాడ మండలం కొండగంగుబూడి రెవెన్యూ పరిధిలోని విజయ రామ సాగర్ నిర్మాణానికి పలు రాజకీయ పార్టీలు శంకుస్థాపనలు చేసి నేటికి 30ఏళ్లు అవుతుంది. విజయనగరం, విశాఖ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో రెండు కొండల మధ్య ప్రవహిస్తున్న ఇసుక గెడ్డకు అడ్డంగా ఈ ప్రాజెక్టును నిర్మించతలపెట్టారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో శృంగవరపుకోట, వేపాడ, లక్కవరపుకోట మండలాల రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో 1981 జనవరి 9న ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి గొర్లె శ్రీరాములునాయుడు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత నీటిపారుదలశాఖా మంత్రి కెఇ ప్రభాకర్ విజయరామసాగర్‌ను పరిశీలించి ప్రారంభోత్సవం చేశారు. రూ.70లక్షలు కేటాయిస్తామని చెప్పారు. కానీ కార్యరూపం దాల్చలేదు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే సుమారు 10వేల ఎకరాల భూములు సస్యశ్యామలమవుతాయి. ఈ జలాశయం పథకం నుండి వేపాడ, శృంగవరపుకోట, ఎస్.కోట, సీతారాంపురం, కృష్ణరాజపురం, జాకేరు, పాటూరు, సోంపురం, ముకుందపురం, కల్లెంపూడి గ్రామాల ఆయకట్టు దారులకు సాగునీరు అందించాలని అప్పట్లో నిర్ణయించారు.

1980 -81లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 5.92 లక్షలు కేటాయించగా, అందులోకేవలం రూ.5లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. నిధులు లేకపోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి, రెండో విడత గ్రాంటు కింద 1993-94లో రూ.8లక్షలు మంజూరు చేయగా అందులో కేవలం 5లక్షలు మాత్రమే ఖర్చు చేశారు. విజయ రామసాగర్ నుంచి సుమారు 23 చెరువులకు నీరు అందించవచ్చు. తద్వారా సుమారు 10వేల ఎకరాలకు నీరంది ఈ ప్రాంతం సస్య శ్యామలం కానుంది. ఏడాదికి మూడు పంటలు పండే అవకాశం ఉంది. కానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా నిధులు కేటాయించగా, పనులు చేపట్టకపోవడంతో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉంది. ఈప్రాంతం పూర్తిగా వర్షాధారం కావడంతో రైతులు ఏటా పంటలు పండక తీవ్ర నష్టాలకు గురవుతున్నారు. ప్రాజెక్టుకు అప్పటి విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు నిధులు మంజూరు చేస్తామని 2001లో ఈ ప్రాజెక్టును సందర్శించిన నేపథ్యంలో ప్రకటించారు. అదే ఏడాది ఏప్రిల్ 20న అప్పటి జిల్లా కలెక్టర్ హరిప్రీత్‌సింగ్ సందర్శించి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి ఎమ్మెల్యేగా పనిచేసిన శోభా హైమావతి కృషితో అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి కెఇ ప్రభాకర్ 2001 మే 1న ఈ ప్రాజెక్టును పరిశీలించి రూ.70లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తాజా అంచనాలను పంపాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో నిధులు మంజూరు చేస్తున్నట్లు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. అయినా హామీలు అమలుకు నోచుకోలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అయినా దృష్టి సారించి నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

విజయరామసాగర్

సోంపురం జంక్షన్ నుండి ఆనందపురం వరకు సాగుతున్న రోడ్డు విస్తరణ పనులు

ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం

ప్రజాశక్తి - వేపాడ

మండలంలోని ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కడువండి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఈ మేరకు నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారు. గతంలో ప్రధాన రహదారి అభివృద్ధికి నోచుకోక ప్రజలు ప్రయాణానికి నరకయాతన అనుభవించేవారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే కడుబండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ప్రజల సమస్యను తీసుకెళ్లారు. ఈ మేరకు మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్డు విస్తరణ అభివృద్ధి కోసం రూ.39 కోట్లు నిధులు మంజూరు చేయించి శరవేగంగా పనులు జరిగేలా కృషి చేస్తున్నారు. ఎమ్మెల్యే కృషి ఫలితంగా ప్రస్తుతం సోంపురం జంక్షన్ నుండి వేపాడు మీదుగా ఆనందపురం జంక్షన్ వరకూ 16 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. దీంతో మండల ప్రజలు ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతున్నారు.

ఎమ్మెల్యేతోనే మండలాభివృద్ధి

వైసిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సహకారంతో కృషి చేస్తామని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్) అన్నారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సహకారంతో మండలం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతున్నాయన్నారు. పేదలకు జగనన్న గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లస్థలాలు ఇవ్వడమే కాకుండా ఇల్లు కట్టేందుకు కూడా సహకారం లభించడం నిజంగా పేదల అదృష్టం అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్యా సంక్షేమ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ఎనలేనివన్నారు. నాడు - నేడు ద్వారా పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతులు నిర్మాణం వంటి మౌలిక వసతులు కల్పించడంతో కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల రూపుదాల్చాయన్నారు. విద్యా వ్యవస్థలో వస్తున్న సమూల మార్పులతో విద్యార్థులందరికీ కార్పొరేట్ విద్య అందుతుందని చెప్పారు.

కడుబండితోనే ఎఎంసి అభివృద్ధి

ఎఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - లక్కవరపుకోట

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ద్వారానే కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రగతి పథంలో సాగు తుందని ఎఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే కడుబండి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. నియోజకవర్గం కూడా ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చెప్పారు. ఎమ్మెల్యే మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రైతుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చొరవతో సంక్షేమ పథకాలు పేదలందరికీ అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. తనపై నమ్మకంతో సముచిత స్థానం కల్పించిన ఎమ్మెల్యే కడుబండికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

గ్రామ సచివాలయాల నిర్మాణాలు వేగవంతం

ప్రజాశక్తి - వేపాడ

మండలంలో 18 గ్రామ సచివాలయాలకు నిధులు మంజూరు చేశామని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. ఇప్పటికే ఐదు గ్రామ సచివాలయాలు నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. వారం రోజుల్లో మరో ఆరు గ్రామ సచివాలయాలు ప్రారంభించాలన్న సంకల్పంతో పనులు వేగంగా చేపడుతున్నారు. వేపాడ మండలంలో గ్రామ సచివాలయాలు పనులు మరింత వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. పనులను కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. సిఎం జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి వైపు వేసిన బాటలో నడుస్తూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాను.

'జగనన్న సురక్ష'తో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - శృంగవరపుకోట

జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించబడతాయని స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 1న ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఎస్.కోట మండలంలోని మండలంలోని కొట్టం, గోపాలపల్లి, సంతగైరమ్మపేట, పోతలపల్లి సచివాలయ పరిధిలో జగన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే కొత్తవలస మండలంలోని వీరభద్రపురం, వియ్యంపేట, గనిశెట్టిపాలెం, సంతపాలెం సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'జగనన్న సురక్ష ప్రజల పాలిట శ్రీరామరక్ష అని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం గనిశెట్టిపాలెం, గులివిందాడ పంచాయతీకి సంబంధించి రూ.77.54 లక్షల నిధులతో నిర్మించిన బల్క్‌మిల్క్ సెంటర్, సచివాలయం, ఆర్‌బికెలను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఇటీవల ప్రారంభించారు.

లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

నిరాడంబరులు, నిస్వార్థపరులు, స్నేహశీలి, నిగర్వి, విద్యా వంతుడు,
సమాజ అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న
మా ప్రియతమ నాయకులు, శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
గార్ల రవికుమార్
వైసిపి మండల కన్వీనర్
శ్రీమతి గార్ల సరయు
జెడ్‌పిటిసి, జామి
లగుడు సూర్యనారాయణ
పిఎసిఎస్ ఛైర్మన్
గుడివాడ రాజేశ్వరరావు
జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు
సబ్బవరపు అరుణ
ఎంపిపి
గేదెల వెంకటరావు
వైస్ ఎంపిపి
చొక్కాకుల రమణమ్మ
ఎంపిటిసి, కలగాడ
ముగడ నాగమణి
ఎంపిటిసి, లక్ష్మీపురం
వాక సుధాకర్
ఎంపిటిసి, జామి-1
వేచలపు వరలక్ష్మి
ఎంపిటిసి, జామి-2
చిప్పాడ సూర్యనారాయణ
ఎంపిటిసి, జామి-3
శిరికి నాగేశ్వరరావు
ఎంపిటిసి, తానవరం
పాటిపెద్ది నరసింహనాయుడు
ఎంపిటిసి, జాగరం
ఎ.సుబ్రమణ్యం
సర్పంచ్, చింతాడ
వసి పార్వతి
సర్పంచ్, జాగరం
పి.దేముడమ్మ
సర్పంచ్, తానవరం
జి.ఎర్నిఅప్పలకొండ
సర్పంచ్, లక్ష్మీపురం
బిటికిరెడ్డి రామునాయుడు
సర్పంచ్, జీడివలస
బాచిరెడ్డి సత్యవతమ్మ
సర్పంచ్,కలిగాడ
పాటూరు మణమ్మ
సర్పంచ్, రామయ్యపాలెం
వల్లి క్రిష్ణ
సర్పంచ్, రామభద్రపురం
గుడివాడ క్రిష్ణవేణి
సర్పంచ్, శిరికిపాలెం
కోట పాపయ్య
సర్పంచ్, అలమండ
పిల్లల భవాని
సర్పంచ్, గొడుకొమ్ము
చిప్పాడ లక్ష్మి
సర్పంచ్, జామి
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారు
శాసన సభ్యులు, శృంగవరపుకోట
వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు
జామి మండలం విజయనగరం జిల్లా

స్నేహశీలి, సహృదయులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న
నిరంతర శ్రామికుడు, అలుపెరగని సేవకుడు, మా ప్రియతమ నాయకులు శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ కడుబండి శ్రీనివాసరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY MLA SIR
శ్రీ పినిశెట్టి వెంకటరమణ గారు
వైస్ ఎంపిపి, శృంగవరపుకోట
శ్రీ ఎస్.కె.రెహమాన్ గారు
పట్టణ అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి
శ్రీ వాకాడ రాంబాబు గారు
స్టేట్ ఫోక్స్& క్రియేటివిటీ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్
కడారి జయశంకర్
పుణ్యగిరి ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్
కడారి అప్పయ్య
ఎంపిటిసి
శ్రీ పెనగంటి జగదీష్ గారు
వైఎస్ఆర్‌సిపి నాయకులు
పాల్ కుమార్
వైఎస్ఆర్‌సిపి నాయకులు
శ్రీ బుగత వెంకటేశ్వరరావు గారు
రాష్ట్ర డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు
శ్రీ కూనిరెడ్డి వెంకటరావు గారు
సర్పంచ్, పోతనాపల్లి
శ్రీ ద్వారంపూడి కృష్ణారెడ్డి గారు
వైఎస్ఆర్‌సిపి నాయకులు,
ఎస్.కోట
శ్రీ కామిరెడ్డి రంగా గారు
మండల కమిటీ కన్వీనర్
దాసరి పార్వతి
మార్కెట్ కమిటి డైరెక్టర్
శ్రీ నాదాసరి తాతబాబు గారు
వైసిపి నాయకులు, సీతంపేట
మోపాడ కోటి
వైసిపి నాయకులు
6వ వార్డు మెంబర్
7వ వార్డు మెంబర్
వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు - శృంగవరపుకోట, విజయనగరం జిల్లా